

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,22 మే 2025

8 పేజీలు


## తెలుగు విశ్వవిద్యాలయం

# సాధించగలిగాను

- ఎమ్మెల్యేగా గర్వపడుతున్నాను
- నా ప్రతిపాదనను యువ మంత్రి లోకేష్ ముందుకు తీసుకువెళ్ళారు
- మంత్రిమండలి ఆమోదం తెలిపింది
- ఇది కూటమి ప్రభుత్వ విజయం
- మంత్రి లోకేష్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు
- మీడియాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరర,మేజర్‌న్యూస్** : చారిత్రక,సాంస్కృతిక,కళా రాజధాని రాజమండ్రికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగానని సిటీ ఎమ్మెల్యేగా దీనికి గర్వపడుతున్నానని రాజమండ్రిసిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) చెప్పారు.రాజమండ్రి కేంద్రంగా తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని అన్నారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో పదేళ్ళపాటు హైదరాబాద్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఇకపై రాజమండ్రి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అభ్యర్ధిస్తూ తాను 2024 ఆగస్టు 5న ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రతిపాదన పంపించానని, దీనిపై పూర్తి వివరాలు పంపించాలని ఆయన సూచించడంతో 2024 సెప్టెంబర్ 17వ తేదీన అన్ని వివరాలు అందచేసినట్లు తెలిపారు. ఆనాడు లోకేష్ తాత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయం స్థాపిస్తే నేడు ఆయన మనవడు లోకేష్ దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని మన తెలుగు వారసత్వం, చరిత్ర ప్రతిబింబించేలా రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించాలని కోరినట్లు ఆయన చెప్పారు. దీంతోపాటు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ, ఆంధ్ర మహిళా సంస్కృత కళాశాల ఏర్పాటు కావాలని కోరామని ఆయన చెప్పారు. దీనివల్ల బిఎ తెలుగు అభ్యర్ధులకు ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుందని సదనం కళాశాల పరిశీలనకు వెళ్ళిన సమయంలో కొందరు విద్యార్థులు చెప్పారని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవి కూడా ఏర్పాటు చేయాలని కోరానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. రాజరాజనరేంద్రుడు పరిపాలించిన రాజమహేంద్రికి పూర్వవైభవం తెచ్చేందుకు

- తరువాయి 2లో..

## వాడపల్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సత్యనారాయణ



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారిని రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయనకు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## వెంకటేశ్వర స్వామివారి ఆభరణాలు తనిఖీ

- స్వామి సన్నిధిలో రాజ్యసభ సభ్యుడు సత్యనారాయణ



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి, క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామివార్ల ఆలయంలోదాతలు సమకూర్చినబంగారంమరియు వెండి ఆభరణాలు అన్ని దేవదాయ ధర్మాదాయశాఖ అధికారి. జె.వి.ఓ. వి.పల్లం రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావులు

- తరువాయి 2లో..

## ఏజెన్సీలో గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు..

- ఏ.ఎస్.ఆర్. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్





**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం మండలంలో కస్తూరిబా ఆశ్రమ విద్యాలయంలో అదనపు తరగతి గదులు శంకుస్థాపన, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమానికి బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్,రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషదేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం,మారేడుమిల్లి, గంగవరం మండలం నెల్లిపూడి, రాజవొమ్మంగి కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో

- తరువాయి 2లో..

## మన ధరిత్రి మన ఆరోగ్యం

- జూన్ 21 వరకు యోగపై మాసోత్సవ అవగాహన కార్యక్రమాలు
- మంత్రం కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరర,మేజర్‌న్యూస్** : తూర్పుగోదావరి జిల్లా పరిధిలో యోగాంధ్ర ప్రచార కార్యక్రమం ప్రారంభోత్సవం రాజమహేంద్రవరంలోని గౌతమి ఘాట్ వద్ద బుధవారం ఉదయం నిర్వహించడం జరిగింది. మన ధరిత్రి మన ఆరోగ్యం ("యోగ ఫర్ వన్‌ఎర్త్-వన్‌హెల్త్") అనే నినాదంతో ఈ సంవత్సరం అంతర్జాతీయయోగా దినోత్సవం జరుపుకుంటున్నామని,ఈనేపథ్యంలోరాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్,జిల్లాకలెక్టర్ పి.ప్రశాంతిలు కోరారు. ప్రభాత కిరణాల వెలుగులో,అత్యంతఆహ్లాదకర వాతావరణంలో గోదావరి నది ఒడ్డున గౌతమీ ఘాట్లో యోగాంధ్ర ప్రచార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్,సంయుక్త కలెక్టర్ చిన్న రాముడు,నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. యోగాంధ్ర కార్యక్రమంపై రాష్ట్రప్రభుత్వం తనతోపాటు ఐదుగురు సభ్యుల మంత్రుల కమిటీని నియమించిందని కందుల దుర్గేష్ తెలియజేశారు. ప్రముఖులను, సెలబ్రెటీలను, కళాకారులను,కూచిపూడి నర్తకి మణులను యోగాంధ్ర

- తరువాయి 2లో..

# ఈ నెల 27న కాంసెంట్రిక్స్, కంపెనీలతో జాబ్ మేళా

## నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి - మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మే 21 :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారంవారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా వైజాగ్ కు చెందిన కాంసెంట్రిక్స్, డబ్ల్యూఎన్ఎస్(WNS) కంపెనీలలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 27 సంవత్సరాల అభ్యర్థులకు ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగముల కొసం సుమారు రూ.16 ,000/- జీతముతో ఈ నెల 27 న ఉదయం 9 : 30 గంటల నుంచి రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుకగల ఉపాధి ఆఫీస్ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకుని ప్రతివారం ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# టాటా సంస్థతో కలిసి పనిచేయడం గర్వకారణం

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**టాటా క్లాస్ ఎడ్జ్ ప్రోగ్రామ్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ బర్రిశ్రీ వెంకట రమణ బుధవారం ప్రారంభించారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్,దేశవిఖ్యాతటాటా క్లాస్ ఎడ్జ్‌తో కలిసి పనిచేసేం దుకు ఒప్పందం కుదిరింది. ఛైర్మన్ వాసా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో ప్రత్యేకమైన కలయిక, ఈ కలయిక ద్వారా అనేకమంది చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలపడనున్నాయని ముఖ్య ఉద్దేశంతో సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ సీఈఓ ఇందు షానో అన్నారు. ప్రతీ విద్యార్థి ప్రత్యేకమే,వారుస్వయంగా ప్రతిభావంతులే అనే నినాదంతో మొదలై, మనస్సును శక్తివంతం చేయడం, భవిష్యత్తును ప్రేరేపించడం ద్వారా చిన్నారులను తీర్చిదిద్దడంలో సంసిధ్ స్కూలు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ తెలిపారు . స్కూలు విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతిఇంటర్ పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో సంసిధ్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పదిహేను శాఖలు కలిగి,పదిహేను వేలమంది పైగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూలు టాటా సంస్థతో కలసి పనిచేయడానికి జాతీయ స్థాయిలో ఒప్పందం చేసుకోవడం తమకు గర్వకారణం అన్నారు. సంసిద్ధ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, టాటా క్లాస్ ఎడ్జ్ లిమిటెడ్ ప్రాథమిక విద్యా సహకారాన్ని ప్రకటించాయి.అగ్రశ్రేణి విద్యా సంస్థలు సాంకేతికత ఆధారిత విలువలపైఆధారపడిన విద్యను అందించేందుకు చేతులు కలుపుతున్నాయన్నారు. గుర్తింపు పొందిన సంసిద్ధ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ప్రఖ్యాత టాటా సంస్థలో భాగమైన నూతన ఎడ్ టెక్ సంస్థ టాటా క్లాస్ ఎడ్జ్ లిమిటెడ్ కలయికతో ఇరు సంస్థలకూ విద్యావిధానంలో మరింత భాధ్యత పెరిగిందన్నారు.ఇది కేవలం డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ గురించి కాదు.యువతను జ్ఞానం, నైపుణ్యాలు, విలువలతో సమృద్ధిగా తయారుచేయడం అనిటాటా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టాటా క్లాస్ ఎడ్జ్ లిమిటెడ్ ఛైర్మన్ కే.ఆర్.ఎస్ జంవాల్ పేర్కొన్నారు. మన దృష్టి ఎప్పుడూ పాత్ర నిర్మాణం,యువ మేధస్సులను ప్రేరేపించడం. టాటా క్లాస్ ఎడ్జ్‌తో కలిపి పనిచేయడం ద్వారా, ప్రపంచ స్థాయి ఉత్తమ ప్రాక్టీసులు,సాంకేతికఆధారితవిద్యా వాతావరణాలను అనుసంధానించగలుగుతున్నాం అని సంసిద్ధ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ వాసా శ్రీనివాసరావు తెలిపారు. టాటా క్లాస్ ఎడ్జ్ యొక్క ఆధునిక అకడమిక్ సొల్యూషన్, కొత్త అధ్యాపక పద్ధతులను, సంసిద్ధ్ యొక్క విలువ ఆధారిత విద్యా మోడల్‌తో మిళితం చేసి, చిన్నారులను అత్యుత్తమవిద్యార్థులుగా తయారుచేసే లక్ష్యంతో ముందుకు సాగనున్నది.ప్రపంచ స్థాయి డిజిటల్ సాధనాలు,క్రొత్త బోధనా పద్ధతులు, నైతిక నాయకత్వ అభివృద్ధి, విద్యార్థులకు టాటా అకడమిక్ ఎకోసిస్టమ్, సంసిద్ధ్‌యొక్క సమగ్ర విద్యా వాతావరణానికి యాక్సెస్ చేస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేయనుంది. సంసిద్ధ్‌తో కలిసి, స్కూల్స్‌కు డిజిటల్ మార్పు ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని టాటా క్లాస్ ఎడ్జ్ లిమిటెడ్ డైరెక్టర్ తరుణ్ భోజ్వానీ పేర్కొన్నారు. క్లస్టర్ మేనేజర్ మెట్ల సురేష్ మాట్లాడుతూ తమ బోధనా విధానం భిన్నంగా ఉంటుందని మల్టిపుల్ ఇంటెలిజెన్స్ ద్వారా పిల్లలు వారి మేధస్సు ఆధారంగావారికి బోధించడం జరుగుతుందని. చిన్నారులకు జీవిత నైపుణ్యాలను పెంపొందించడం, వివిధ కార్యక్రమాల ద్వారా రోజువారీ జీవితంలోనిఒత్తిళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సహాయపడేలా తమ బోధన ఉంటుందనిఅన్నారు. ప్రాథమిక స్థాయిలో క్రీడలను ఒక హాబీగా కొనసాగిస్తామన్నారు.

# మన ధరిత్రి మన ఆరోగ్యం

మొదటిపేజి తరువాయి

కార్యక్రమంలో భాగస్వామ్యం చేయనున్నట్లు ఆయన తెలియ చేశారు.యోగాకు అత్యంత ప్రాధాన్యం ఉందని, విదేశీయులు కూడా తమకు యోగా నేర్పించాల్సిందిగా కోరుతున్నారని దుర్గేష్ తెలియజేశారు. దండాసనం, వృక్షాసనం,సర్వాంగాసనం,అమృతాసనంవంటి ఆసనాలను వేయించి, యోగాసనాల ప్రాముఖ్యతను పాట ద్వారా అద్భుతంగా వివరించిన యోగా గురువు నాగేశ్వరరావును ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగాఅభినందించారు.ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, విశాఖ పట్టణంలో జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగా మాసంగా పాటిస్తూ యోగ సాధన పై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ యోగా అభ్యాసాలపై అంశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామన్నారు.సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖామాత్యులు నారాలోకేష్‌ల ఆధ్వర్యంలో యోగాకు సంబంధించి వివిధ కార్య క్రమాల రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు.జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొంటారన్నారు. విశాఖలో జరిగేసభలో 5లక్షల మంది పాల్గొని యోగా అభ్యసిస్తారని అంచనా..ఇప్పటికే రాష్ట్రంలో యోగాభ్యాసానికి నాంది పలకాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రం మొత్తం మీద 5 కోట్ల మంది యోగా అభ్యసించే విధంగా కార్యక్రమాల నిర్వహణ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో పర్యటించనున్నప్రధానినరేంద్ర మోదీ పర్యటనఏర్పాట్లఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నద న్నారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్‌పిప్రశాంతి మాట్లాడుతూ.. .ఆరోగ్యకర జీవన విధానానికి యోగ అత్యంత ఆవశ్యకమని, మన జీవన విధానంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ లక్ష్యం యోగా సాధకుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని , యోగాభ్యాస ఫలితాలు అందరికీ దక్కేలా చూడడమని చెప్పారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రధాన శిక్షకులను, ఉప శిక్షకులను గుర్తించి, వారిచే ప్రజలకు యోగా పై అవగాహన శిక్షణ అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్ఓ సీతారామమూర్తి అదనపు ఎస్పి మురళీకృష్ణ, ఆర్డీవో నాయక్, డిఎస్పి భవ్య కిషోర్, డిఎంహెచ్‌వో డా కే.వెంకటేశ్వరరావు, ముఖ్య ప్రణాళిక అధికారి&జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండతో పాటు జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యోగ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయం సాధించగలిగాను

మొదటిపేజి తరువాయి

తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడకు వచ్చే విధంగా తనవంతు చేసినకృషి ఫలించినందుకు గర్వంగా ఉందని, ఇది కూటమి ప్రభుత్వ విజయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ లో ఉన్న పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయానికి 2024-25 సంవత్సరానికి 1-6-2024 న తెలంగాణ విద్యార్థులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, దీంతో యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ వి నిరీక్షణబాబు ఈ విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి మనం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. దాంతో తాను 2024 ఆగస్టు 5న మంత్రి నారా లోకేష్ కు దీని చరిత్ర వివరిస్తూ ఎన్టీఆర్ స్థాపించిన యూనివర్సిటీని మనవడిగా కొనసాగించాలని అభ్యర్థించినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని కలిసి వచ్చి ఇప్పుడు తెలుగు విశ్వవిద్యాలయం రాజమండ్రి కేంద్రంగా బొమ్మూరులో ఏర్పాటు కానుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు.

**-ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు :**హైదరాబాద్ నుంచి తెలుగు సాంస్కృతిక సాహిత్య రాజధాని రాజమండ్రికి తెలుగు విశ్వ విద్యాలయం తరలి వచ్చేందుకు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కృషి చాలా ఉందని యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు తెలిపారు. ఆయన చేసిన ప్రతిపాదనపై స్పందించి రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ కు యూనివర్సిటీ ఆంధ్ర రీజియన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ప్రొఫెసర్ నిరీక్షణ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకటేశ్వర స్వామివారి ఆభరణాలు తనిఖీ

మొదటిపేజి తరువాయి

ఆలయ అధికారులు, దేవస్థాన సిబ్బందితో ఆభరణాలను తనిఖీ చేశారు. బంగారం 7 కేజీల 421 గ్రాముల 162 మిల్లీ గ్రాములు. విలువ రూ.6,85,00,000లు; వెండి 183 కేజీల 339 గ్రాముల 808 మిల్లీ గ్రాములు. విలువ రూ.2,22,00,000 లుగా ఉన్నట్లు నిర్ధారించారు.

# ఏజెన్సీలో గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు..

మొదటిపేజి తరువాయి

అదనపు తరగతి భవనాలకు సర్వ శిక్ష పథకం ద్వారా ఒక్కొక్క భవనానికి ఒక కోటి 60 లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి భవనాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కస్తూరిబా అదనపు విద్యాలయాల భవనాలు నిబంధనలు ప్రకారం క్వాలిటీతో నిర్మించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ముందుగా రంపచోడవరం, నెల్లిపూడి, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలలో కస్తూరిబా విద్యాలయాల్లో ఆదనపు తరగతి భవనాలకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కస్తూరిబా విద్యాలయంలో ఈ సంవత్సరం పదో తరగతిలో కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయిన బాలికలకు నిర్వహిస్తున్న ప్రత్యేక క్లాసులను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయులు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని, అదేవిధంగా పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ అయా సబ్జెక్టులలో బాగా చదువుకొని అందరు పాస్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు పండా వెంకటలక్ష్మి, పల్లాల కృష్ణారెడ్డి, ఎంపీపీ బంధం శ్రీదేవి, తెలుగు దేశం పార్టీ నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి,పెంటపాటి అనంత మోహన్, సలాది బాపిరాజు, సూర్యనారాయణరాజు, పండా చెల్లన్న దొర, ఎస్.కె.ఇబ్రహీం, పి.శ్రీనివాసరావు, ఆర్.వీరబాబు, బుద్ధ వెంకన్న బాబు, పెంటమ్మ, ఎస్ఎస్ఎ జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వి.ఎస్. స్వామి నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.రాజ్యలక్ష్మి, షేక్ మీరా పాల్గొన్నారు.

## పోలవరం పునరావాసంపై
# ముఖ్యమంత్రి సమీక్ష చేయాలి




– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**చింతూరు,మేజర్‌న్యూస్** : పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు పునరావాసం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. చింతూరులో బుధవారం జరిగిన సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వలన ప్రభావితమయ్యే నిర్వాసితులకు పునరావాసం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి సమీక్ష నిర్వహించే దాంట్లో శ్రద్ధ లేదని కేవలం ప్రాజెక్టు నిర్మాణం పై మాత్రమే దృష్టి పెడుతున్నారని ప్రాజెక్టుకు నిర్వాసిత ప్రజానీకం అన్ని రకాల త్యాగాలను చేస్తే కనీసం వారి పట్ల న్యాయమైన పునరావాసం పరిహారం అందించే దాంట్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. గ్రామసభలతోనే నిర్వాసితులను సంతృప్తి పరిచే దాంట్లో ప్రభుత్వం అధికారులు మభ్యపెడుతున్నారని. ప్రతి గ్రామ సభలో నిర్వాసితుల నుండి అనేక రకాల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటూ మరల అవి అప్లోడ్ కాలేదని చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రం వివాహం అయినా యువతులకు వివాహ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, విద్యార్హత పత్రాలు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు ఇలా అనేక రకాల పత్రాలను జిరాక్స్ కాపీలను అధికారులు నిర్వాసితుల నుండి పదేపదే కోరడంతో ప్రజలు అయోమయంలో పడుతున్నారని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలతో పాటు నివాసయోగ్యమైన ప్రాంతాన్ని కేటాయించాలని, గిరిజనులకు సాగు చేసుకునేందుకు సారవంతమైన భూములను అందజేయాలని, పునరావాస ప్రాంతాల్లో అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు రోడ్లు విద్యుత్తు, కమ్యూనిటీ భవనం, ఆసుపత్రి, పాఠశాలలు, ప్రతికులమునకు చెందినవారికితగినట్లుగా స్మశానవాటికలు తో పాటు ఉపాధి సౌకర్యాలు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు వలన ఉపాధి లేని విద్యార్హతలు ఉన్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కూడా ప్రభుత్వమే కల్పించాలని, ఆర్ అండ్ ఆర్ స్ట్రక్చర్ వేల్యూషన్ నేడు ఉన్న ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించాలన్నారు. తరలించే నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం, కిలో సురేందర్, జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోత రామారావు, మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సేసం సురేష్, పులి సంతోష్, మేకల నాగేశ్వరరావు, ఎంపిపి కారం లక్ష్మి, పోడియం లక్ష్మణ్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు, కారం సుబ్బారావు, మడకం చిన్నయ్య, ముర్రం రంగమ్మ, పెదరాములు తదితరులు పాల్గొన్నారు.

## 15వ రోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె బుధవారానికి 15వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాకాడ భాస్కరరావు, సుంకర నాగేశ్వరరావు, కె.వి.రమణ, డి.భద్రరావు, జి.నాగేశ్వరరావు, బషీర్, డి.రాజు, ఆకుల శివరామకృష్ణ, టి.సాయి, ఎం.అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్యం పదిలం







– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** నిత్యం యోగ సాధన ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయము నుండి నిర్వహించిన ర్యాలీని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం ప్రారంభించారు. ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో మానవహారంగా ఏర్పడి యోగ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి వ్యక్తి రోజూ యోగా చేసి ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి వ్యక్తి ప్రతిరోజు సూర్య నమస్కారం, అదేవిధంగా యోగా చేస్తే మంచి ఆరోగ్యకరంగా ఉండవచ్చునన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం మే 21వ తేదీ నుండి జూన్ 21 తేదీ వరకు యోగ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ, మండల స్థాయి కమిటీలను నియమించి యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. భారతదేశానికి సంబంధించి యోగా, ఆయుర్వేద మందులకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు. భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు మన సంపదని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తికి యోగాపై అవగాహన ఉంటే రానున్న తరాలకు తెలియజేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి. రమణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, డిఎల్‌పిఓ పద్మ, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, తాసిల్దార్ పి.రామకృష్ణ, సిడిపిఓ సంధ్యారాణి, ఏఈ సత్యనారాయణ, ఎస్ఓ మార్తమ్మ, అగ్రికల్చరల్ అధికారి కె.లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఐటీడీఏ మేనేజర్ బి. రాజు, ఫిజికల్ డైరెక్టర్ భవానీ,ఏపీఎం రాము సోమేశ్వర స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం




**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** బుధవారం ఉదయం యు.కొత్తపల్లి గ్రామం సురక్ష ప్యాలస్ నందు జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, యు.కొత్తపల్లి మండలం ఎంపీడీవో రవికుమార్, తాసిల్దార్ చిన్నారావు, ఎస్ఐ వెంకటేశులు ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,నియోజకవర్గ శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తలసేమియా చిన్నారుల కోసంఈ రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే సహించేది లేదు

–ఎస్సై చిన్నబాబు





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే సహించేది లేదని జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం జడ్డంగి చెక్ పోస్ట్ వద్ద ఎస్ ఎస్ చిన్న బాబు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఏలేశ్వరంనుండి నర్సీపట్నం వైపు వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ చిన్న బాబు హెచ్చరించారు. మోటార్ వెహికల్ చట్టానికి విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులకు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## టేకు వనాలను, నర్సరీని పరిశీలించిన డిఎఫ్‌వో రవీంద్ర దామ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని పాపంపేట నర్సరీని, వట్టిగడ్డ, సూరం పాలెం అడవి ప్రాంతంలో టేకు వనాలను డి ఎఫ్ ఓ రవీంద్ర దామ పరిశీలించారు. వట్టి గడ్డలో 2015 నాటి 9 హెక్టర్లులో పెంచుతున్న టేకు వనాలను, అలానే సూరం పాలెం అటవీ ప్రాంతంలో 2009 నాటి 35 హెక్టర్ల లో ఉన్న టేకు వనాలను ఆయన పరిశీలించారు. ఈ మేరకు సిబ్బందికి సూచనలు చేశారు. రాత్రి సమయంలో సిబ్బంది గస్తీలు నిర్వహించి తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేయాలని స్మగ్లర్ల బారి నుండి విలువైన కలపను కాపాడాలని ఆదేశించారు. డిఎఫ్ఓ వెంట సబ్ డిఎఫ్ఓ సుబ్బారెడ్డి, స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు సిబ్బంది ఉన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



-జ్ఞాన నవీకరణకై కొత్త మార్గాలు అన్వేషించాలి
-డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి
-అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమంలో ప్రసంగించిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు

**కాకినాడ,మేజర్న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం కాకినాడ లోగల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో గల 34డిగ్రీ,పీజీకళాశాలల నుండి అధ్యాపకులు పాల్గొన్నారు .సబ్జెక్టుల వారిగా రెండు విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలివిడతలో కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులకు ఏడు రోజులు పాటు ఎఫ్ డి పి నిర్వహించారు. తొలి విడత ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణమైన జ్ఞానాన్ని ఒడిసి పట్టుకున్నప్పుడే అధ్యాపకులు మరింత పటిష్టంగా తయారవుతారని, అలాంటి అధ్యాపకులు యొక్క బోధన నేడు చాలా అవసరమని అన్నారు. కంపెనీ ఆధారిత శిక్షణ ద్వారా సాధారణ విద్యార్థిని కూడా ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దగలరని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ బోధనలో సాంకేతికతను జోడించినప్పుడే విద్యార్థికి ఆపారం ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో డిగ్రీ సిలబస్తో పాటు, ప్రపంచ జ్ఞానానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నిపుణులచే ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసామని అన్నారు. ఎఫ్డిపిలో పాల్గొన్న అధ్యాపకులంతా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జ్ఞానాన్వేషణకు కొత్త మార్గాలు అన్వేషించడంకోసం,జ్ఞానభావ వినిమయాల కోసంఈవిధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. రెండవ విడత ఎఫ్డిపి ఈనెల 22వ తేదీ నుండి ఏడు రోజులు పాటు ఉంటుందని తెలిపారు.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్టు డీన్స్, శాఖాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయాలి...

- ఎపిడి భానుప్రకాష్, ఎంపిడిఓ డి.శ్రీలలిత



**పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :** ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, ఎపిఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి ఇచ్చిన టార్గెట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిడి భానుప్రకాష్, ఎంపిడిఓ డి.శ్రీలలితలు పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం ఉపాధి హామీ పథకం కార్యాలయం నందు ఎన్ఆర్ఇజిఎస్ జెఇ సతీష్ కుమార్, ఇన్చార్జి ఎపిఓ డి.సుధీర్ ఆధ్వర్యంలో మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఉపాధి హామీ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో లేబర్ రిపోర్ట్ టార్గెట్, ఫారం పాండ్స్ టార్గెట్, కంపోస్ట్ పిట్స్ వంటివాటిపై సమీక్షించి, పూర్తిస్థాయిలో లక్ష్యాలను పూర్తి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, శ్రీను, బాపూజీ, వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ హనుమాన్ జన్మదినోత్సవం



**పెద్దాపురం,మేజర్న్యూస్:** పెద్దాపురం మండలం, వాలుతిమ్మాపురం గ్రామం లో వేంచేసియున్నస్వయం భూక్షేత్రం (స్థాపితం 1813)దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీహనుమాన్ జన్మదినోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి తెలిపారు.ఈసందర్భంగా ఆయన తెలుపుతూ స్వామివార్కి ఉదయం 5 గంటల నుండివిశేషపూజలు, అభిషేకాలు, ఆకుపూజ, సింధూర పూజలు, అనంతరంఉదయం 11 నుండి అన్నసమారాధాన కార్య్రమం నిర్వహించబడునని ఆయన తెలిపారు. దేవస్థాన ప్రధాన అర్చకులు పెద్దింటి భావన్నారాయణచార్యులు, దేవస్థాన సిబ్బంది నాని, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అభయాంజనేయ స్వామి జయంతోత్సవాలు





**పెరవలి,మేజర్న్యూస్ :** పెరవలి జాతీయ రహదారి సెంటర్లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో మే 21వ తేదీ బుధవారం శ్రీ అభయాంజనేయస్వామిజయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈరోజు నుండి మే 24వ తేదీ వరకు హనుమాన్ జయంతోత్సవాలు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఉత్సవాలు జరిగే నాలుగు రోజులు స్వామివారికి నిత్య పూజతో పాటు ప్రత్యేక పూజలు, అలంకరణలు జరుగుతాయి అన్నారు. 21వ తేదీ బుధవారం నాదస్వర రామడోలు, స్వామివారి రథోత్సవం జరిగాయి. రాత్రికి హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుంది అన్నారు. 22వ తేదీన లక్ష తమలపాకులు, గంధసిందోర పూజలు జరుగుతాయని 23వ తేదీన ఏకాహం జరుగుతోందని 24వ తేదీన ఉత్సవాలు ముగింపు సందర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కార్యక్రమం నిర్వాహకులు కోరారు. పెరవలి సెంటర్ చుట్టూ అనేక గ్రామాలు ఉండటం జాతీయ రహదారి ఈ గ్రామం మధ్య నుండి వెళ్లడంతో ఇక్కడ ఆలయానికి భక్తుల తాకిడి అధిక సంఖ్యలో ఉంటుంది.

# జయహో..ఆపరేషన్ సింధూర్




-ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా
బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ..


**పిఠాపురం, మేజర్న్యూస్ :** భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూరకు మద్దతుగా పిఠాపురం బిజెపి ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ చేపట్టారు. స్థానిక పాదగయ క్షేత్రం నుంచి కోటగుమ్మం, ఉప్పాడ సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీలో జాతీయ జెండా చేతబూని జయహో భారత్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ చర్యలకు ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్ " విజయంతో ప్రపంచానికి మన సైనిక తెలిసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ కోట్లాది మంది భారతీయుల మనోభావాలకు ప్రతీక అని,ఇది మనసైన్యం సాధించిన ఘన విజయంమని, ఈ విజయం మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారనికి నిదర్శమని కొనియాడారు.మరియు మాజీ సైనికులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, పిఠాపురం నియోజవర్గ జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, బిజెపి కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శిలు గండి కొండలరావు, దాట్ల వెంకట సూర్య నారాయణ రాజు, విహెచ్పి దువ్వ వెంకటేశ్వరరావు, సురేంద్ర దత్త, బీజేపీ పట్టణ ప్రెసిడెంట్ ఓలేటి వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కంబాల నాగేశ్వరావు, సీనియర్ నాయకులు తోట ఏడుకొండలు, బుర్రి మురళీధర్ రావు, పసుపులేటి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కంబాల నాగేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, దువ్వ గంగాధర్, కర్రి సింహాద్రి అప్పన్న, చిట్టా మధు, అడబాల శ్రీనివాస్, యాళ్ల కృష్ణారావు, అడబాల వీర మోహన్ రావు, లింగంపల్లి రవీంద్రబాబు, బండే శ్రీనివాస్, వానపల్లి రమణ, పెద్దింట్ రెడ్డి, వై.సూరి నారాయణ,అల్లు బోయిన నందకిషోర్, ఈరంకి సూర్యనారాయణ మరియు జనసేన నాయకులు, బిజెపి నాయకులు పుర ప్రజలు పాల్గొన్నారు.

# తూర్పు నాబార్డ్ డిడిఎంగా చక్రధర్ రావూరి



**రాజమహేంద్రవరర, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నాబార్డ్ జిల్లా అభివృధి మేనేజర్ (డి డి ఎమ్) గా చక్రధర్ రావూరి కొత్త గా పదవీ బాధ్యతల్ని స్వీకరించడం జరిగింది. గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేసిన చక్రధర్ బదలీపై తూర్పు గోదావరి జిల్లా కు రావడం జరిగింది. ఇప్పటి వరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మూడు జిల్లాలకు ఏజిఎమ్గా వ్యవహరించిన డా వైఎస్ నాయుడు కాకినాడ, కోనసీమ జిల్లాల నాబార్డ్ ఏజీఎంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియ చేశారు. తూర్పు గోదావరి జిల్లా నాబార్డ్ డిడి ఎమ్ గా చక్రధర్ మంగళవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.నాబార్డ్ డిడిఎంగా బాధ్యతలు చేపట్టిన చక్రధర్ రావూరికు పలువురు అభినందనలు తెలియ చేశారు.

# ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలను అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేయరాదు



## - డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం, మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహ నాయక్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలు అర్హులైన వైద్యులనే సంప్రదించాలని, నాటు వైద్యులను, ఆర్.ఎంపిలను ఆశ్రయించవద్దని, కాకినాడ జిల్లా డిప్యూటి డిఎం హెచ్ఓ డా.పి.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ ఆర్ఎంపిలు గర్భిణీస్త్రీలను అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేయకూడదని, గర్భిణీస్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందడం వలనమాతృమారణాలు, శిశు మరణాలు నియంత్రించవచ్చని, 9 నెలల గర్భిణీ సమయంలో కనీసం రెండుసార్లు స్కానింగ్ తప్పనిసరి అని, పిల్లల పెరుగుదల తెలుసుకునేందుకు, జన్యుపరమైన వ్యాధులు, అంగ వైకల్యాలు నిర్ధారించుట కొరకు ప్రతీ గర్భిణీ స్త్రీ అర్హులైన వైద్యులనే సంప్రదించాలని ఆమె తెలిపారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్, ఏరియా హాస్పటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ కాకినాడ నందు ఉచితంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నాటు వైద్యులు మరియు ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలకు వైద్యం చేసినా, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేసినా వారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వ్రాతపూర్వకంగా గాని, స్వయంగాని గాని ఫిర్యాదు చేయవచ్చునని ఆమెసూచించారు.సుప్రీంకోర్టు ఆదేశానుసారం పిసి &పి&డిటి యాక్ట్ సెక్షన్ 22 ప్రకారం ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు, మేనేజ్‌మెంట్స్ ఏవిధమైన ఛానల్ / అఫ్లైన్, ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ / గూగుల్ / ట్విట్టర్ / వాట్స్‌యాప్ / టెలిగ్రామ్ / పోస్టల్ /యుట్యూబ్, ప్లాంపెట్స్, గోడపత్రికలు, హోర్డింగ్స్ మరియేఇతర సాధనాల ద్వారా కూడా స్కానింగ్ సెంటర్లకు సంబంధించి, స్కానింగ్ ముందుగాని, తరువాత గాని లింగ నిర్ధారణ గురించి, ఎటువంటి వాణిజ్య ప్రకటనలు చేయకూడదని ఆమె సూచించారు. అలా ఎవరైన స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణపై ప్రకటనలు ఇచ్చినట్లు తెలిసినట్లైతే వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డిప్యూటి డిఎం హెచ్ఓ డా.పి.సరిత తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వం, జిల్లాకలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం పిసి & పి & డిటి యాక్ట్ పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రపియేట్ అథారిటి నందు నమోదై సంబంధిత హాస్పటల్ చట్టంలోని సూచనలు ఖచ్చితంగా పాటించాలని, లేని యెడల తగు జరిమానా, మరియు జైలు శిక్ష విధించబడునని ఆమె తెలిపారు. పిసి & పి & డిటి యాక్ట్ 1994 ప్రకారం స్కానింగ్ మరియు ఇతర గర్భస్థ శిశు పరీక్షల ద్వారా లింగ నిర్ధారణ చేయడం, వివరాలను వెల్లడించడం, చట్టరీత్యా నేరమని చట్టన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, దానిని ప్రోత్సహించిన వార్కి 3 నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 50వేల నుండిలక్షరూపాయల వరకు జరిమానా విధించ బడునని ఆమె తెలిపారు. జిల్లాలో ఏ ఆసుపత్రి గాని, డయాగ్నోస్టిక్ సెంటర్లు గాని, రిజిస్టర్ కాకుండా స్కానింగ్ కేంద్రాలు నిర్వహించిన యెడల పిసి&పి&డిటి యాక్ట్ ప్రకారం శిక్షార్హులని, అలా ఎవరైనా సమాచారం ఉన్న యెడల జిల్లా పిసి&పి&డిటి యాక్ట్ టోల్ ఫ్రీ నెం.18004253365కు తెలియజేయాలని ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలో గల ఆసుపత్రుల యాజమాన్యాలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు పాటిస్తూ పిసి &పి&డిటి యాక్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయడంలో వారు సహకరించాలని ఆమె కోరారు.

# మున్సిపల్ కమీషనర్‌గా కె.శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**- మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిబ్బంది**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్**: పెద్దాపురం మున్సిపల్ కమీషనర్‌గా కె.శ్రీకాంత్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు మున్సిపల్ డిఇ డి.ఎస్.ప్రకాశరావు, సి1 అత్తిలి వీర్రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో ప్రస్తుతం వేసవిదృష్ట్యా, రాబోయే వర్షాకాల పరిస్థితుల నేపధ్యంలో పారిశుద్యం, త్రాగునీరుపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరుగుతుందని, అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ది చెందిన శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపధ్యంలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఏఇ వి.ఉమ మహేశ్వరి, ఇన్‌చార్జి మేనేజర్ దేవరకొండ వెంకటలక్ష్మీ, ఆర్ఐ జి.గంగాధర రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ, సిబ్బంది విజయ్‌కుమార్,సుభాషిణి,తాతాజీ రెడ్డి, సుజాత, పురపాలక సంఘంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది, నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు. అనంతరం కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌బొడ్డుతులసి మంగతాయారును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# నిరుద్యోగ మహిళలకు ఉచిత బ్యూటీ కోర్స్ శిక్షణ

**పిఠాపురం,మేజర్‌న్యూస్** : నిరుద్యోగ మహిళలకు ఉచితంగా అసిస్టెంట్ బ్యూటీ కోర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పిఠాపురం స్కిల్ హబ్ కోఆర్డినేటర్ రేవతి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉచిత అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్ట్ కోర్స్ వివరములకు పిఠాపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు సంప్రదించాలని అన్నారు. స్కిల్ హబ్‌లో అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్ట్ కోర్సు ఉచితంగా మూడు నెలలు నేర్పబడునని, ఆసక్తిగల నిరుద్యోగ మహిళలు ఈ 8639951441 నంబర్కు సంప్రదించాలని కోరారు.




# ఏలేశ్వరంలో శుక్రవారం విద్యుత్ నిలుపుదల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో నిర్వహణ నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ సూర్యనారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేశ్వరం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ వర్క్ అనగా సబ్ స్టేషన్ మరమ్మత్తులు చేయు నిమిత్తం శుక్రవారం ఏలేశ్వరం మండలంలోని ఈ దిగువ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు సప్లై నిలుపుదల చేయబడుతుందన్నారు. దీనికి ఆయా గ్రామస్తులు సహకరించాలని కోరారు. సబ్ స్టేషన్ పరిధిలో గల లింగంపర్తి, భద్రవరం, కొండ తిమ్మాపురం, మొలగల మెట్ట, ఏలేశ్వరం,సిరాయవరం, రమణయ్యపేట, మార్కండేయపురం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, జీవి పాలెం, సారంపేటపాడు, మాల్లయ్య పాకలు, పీజీపాడు,అప్పన్నపాలెం గ్రామాల విద్యుత్ వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ కు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డిఆర్ఎమ్ అధ్యక్షతన డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సలటేటివ్ కమిటీ మీటింగ్




**అన్నవరం,మేజర్‌న్యూస్** : విజయవాడలో డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మీటింగ్ బుధవారం ఉదయం డిఆర్ఎం మరియు డిఆర్‌యుసిసి ఛైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలను డిఆర్‌యుసిసి కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజవర్గం కొంతంగి కొత్తూరు జనసేన నాయకులు గోర్లి నాగేశ్వరరావు ప్రస్తావించారు. కాకినాడ పార్లమెంటు పరిధిలో పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తుని, అన్నవరం స్టేషన్లో ఎల్‌టిటి, న్యూఢిల్లీ, గరీబ్ రథ్ ట్రైన్, మిగతా ట్రైన్లు నిలుపుదల కోసం మరియు ఫై ఓవర్ బ్రిడ్జి కాకినాడ పార్లమెంట్ పరిధిలో అన్ని రైల్వే స్టేషన్‌లలో వాటర్ సదుపాయం, బాత్రూమ్స్, శానిటేషన్, గురించి స్టేషన్ అభివృద్ధి అంశాలపై మీటింగ్‌లో డిఆర్ఎం నరేంద్ర ఆనంద్ పాటిల్‌తో మాట్లాడడం జరిగినది. కాకినాడ నుండి షిరిడి వెళ్లే షిరిడి సాయి నగర్ ట్రైన్‌లో ఏసి బోగీలు ఎక్కువగా ఉండటం వలన పేద, మధ్యతరగతి ప్రయాణికులకు భారం కనుక, జనరల్ బోగీలు ఎక్కువగా పెంచాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై డిఆర్ఎం సానుకూలంగా స్పందించారు. అన్నవరంకు కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం త్వరలో చేస్తామని మీటింగ్‌లో తెలపడం జరిగినది. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి దేవస్థానం తర్వాత అన్నవరం దేవస్థానం పెద్దది కావడం భక్తులు కూడా రోజుకు 50,000 వేలమంది వస్తారని అదేవిధంగా తమలపాకులు రైతులు డైరెక్ట్‌గా ట్రైన్ లేక సికింద్రాబాద్ దిగుమతి చేసుకొని అక్కడినుండి వేరే ట్రైన్‌కు బొంబాయికి ఎగుమతి చేయడం వల్ల తమలపాకులు పాడవుతుందని రైతులు డిఆర్‌యుసిసి కమిటీ సభ్యుడు నాగేశ్వరరావుకు తెలియజేయడంతో ఈ విషయం డిఆర్ఎమ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో డిఆర్‌యుసిసి సభ్యులు 19 మంది పాల్గొన్నారు.

# హనుమాన్ పూజతో అంతా శుభం



హనుమాన్ జయంతి రోజున జిల్లేడు వత్తులు, నువ్వుల నూనెతో ఆంజనేయస్వామికి దీపం వెలిగిస్తే అష్టైశ్వర్యాలూ చేకూరుతాయి. హనుమాన్ జయంతి రోజు సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో హనుమాన్‌ను ఆలయంలో దర్శించుకుని, ఎర్రటి ప్రమిదల్లో జిల్లేడు వత్తులు, నువ్వులనూనెతో దీపం వెలిగించే వారికి ఆయుర్దాయం, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఇంకా హనుమంతుని ఆలయాల్లో ఆకుపూజ చేయించడం, హనుమాన్ కళ్యాణం జరిపే వారికి ఈతిబాధలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే గృహంలో పూజచేసే భక్తులు, పూజా మందిరమును శుభ్రం చేసుకుని పసుపు, కుంకుమలు, పుష్పాలతో అలంకరించుకోవాలి. ఎర్రటి అక్షతలు, ఎర్రటి పువ్వులను పూజకు సిద్ధం చేసుకోవాలి. పూజకు పంచముఖాంజనేయ ప్రతిమను లేదా ఫోటోను ఎర్రటి సింధూరం, ఎర్రటి పువ్వులతో అలంకరించుకోవాలి. నైవేద్యానికి బూరెలు, అప్పాలు, దానిమ్మ పండ్లు సమర్పించుకోవచ్చు.పూజా సమయంలో హనుమాన్ చాలీసా ఆంజనేయ సహస్రము, హనుమచ్చరిత్ర వంటి స్తోత్రాలతో మారుతిని స్తుతించుకోవాలి. లేదా "ఓం ఆంజనేయాయ నమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించి, ఐదు జిల్లేడు వత్తులను నువ్వుల నూనెతో తడిపిన పంచహారతిని స్వామివారికి అర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత ఆంజనేయ ఆలయాలను సందర్శించు కోవడం మంచిది. ఇంకాఅరగొండ, పొన్నూరు, కసాపురం, గండిక్షేత్రం వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకునే వారికి కోటి జన్మల పుణ్యఫలం సిద్ధిస్తుందని విశ్వాసం.ఇదేరోజున హనుమాన్ ధ్యాన శ్లోకములు, హనుమాన్ చాలీసా పుస్తకములు దానం చేసేవారికి సుఖసంతోషాలు చేకూరుతాయని నమ్మకం. హనుమజ్జయంతి జీవితంలో ఒక్కమారు చేసినట్లైతే వంశమంతా తరించి పోతుందన్నారు. జయంతి చేసేరోజు గృహస్థు భోజనం చేయకుండా ఉండకూడదు. ఒకపూట భోజనం చేసి తీరాలి. యతి పురుషులు ఈరోజు భోజనం చేయకూడదు. పూర్ణ ఉపవాసం చేయాలి. ఒక్క హనుమజ్జయంతిన హనుమ ఆవాహన ఎక్కడ తొందరగా జరుగుతుందంటే అరటి చెట్లు బాగా కట్టి అరటి గెలలు బాగా వంగి ఉండేటట్లుగా అలంకారం చేసి అప్పుడు హనుమజ్జయంతి చేయాలి. హనుమ తొందరగా ప్రసన్నులైపోవాలంటే అరటి తోటలోకి వెళ్ళి హనుమ యంత్రం కానీ హనుమ బొమ్మ కానీ హనుమ అని వ్రాసి కానీ అక్కడ పెట్టి మీరు కానీ ఉపాసన చేశారా ప్రత్యక్షమైనటువంటి స్వరూపంతో స్వామి వచ్చి తీసుకొని తీరుతారు అని అభయమిచ్చింది పరాశర సంహిత. అన్నింటికన్నా ఆయన తొందరగా ప్రీతి చెందేది అరటిపండు వల్ల. కదళి పూజ అని ప్రత్యేకమైన పూజ ఆయనకి. అలా చేస్తే ఏదో ఒక రూపంతో మీకు కంటికి కనపడే రూపంతో రాకపోవచ్చు. కానీ ఏదో ఒక రూపంతో ఆయన వచ్చి తీసుకొని వెళ్ళి తీరుతారు. తొందరగా ప్రసన్నుడై వస్తేవానరరూపంలో వస్తారు. తప్పకుండా అరటిపండ్లు నివేదన చేయాలి.

పరమ ప్రసన్నుడౌతాడు స్వామి.ఈ రోజు తప్పకుండా దేవాలయంలో హనుమ దర్శనం చేసుకోవాలి. హనుమ గురించి తప్పకుండా నాలుగు మాటలు వినాలి. ఎవరికి హనుమ అనుగ్రహం కలగాలని హనుమ భావిస్తున్నారో వారు మాత్రమే వింటారు.హనుమజ్జయంతి సందర్భంగా భక్తులు హనుమాన్ చాలీసా పఠిస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆరతులు, అభిషేకాలు నిర్వహిస్తారు. ఎక్కడ చూసినా హనుమంతుని కథలు, గీతాలతో దివ్య వాతావరణం నెలకొంటుంది. పూజలు, ఉత్సవాల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచుతారు. అనేక దేవాలయాల్లో ఈ పర్వదినం సందర్భంగా అన్నదానాలు నిర్వహిస్తారు.ఆంజనేయస్వామి ధైర్యానికి ప్రతీక. శక్తిసామర్థ్యాలకు ప్రతిరూపం. సముద్రం దాటి లంక చేరాడు. ఆకాశమార్గంలో పయనించి సీతమ్మవారి జాడ కనిపెట్టాడు. సంజీవనీ పర్వతాన్నే పెకిలించి తీసుకొచ్చిన వీర హనుమాన్ శక్తియుక్తులను కీర్తించడం సాధ్యమా,హనుమజ్జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్, పాదరస హనుమాన్ తదితర విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. దేవాలయాల్లో హనుమాన్ ప్రత్యేక పూజలు జరుపుతారు. కొందరు ఈవేళ ఉపవాసం ఉండడానికే ఇష్టపడతారు.

**సేకరణ మరియు కూర్పు**

**– డా.పుసులూరి ఫణి శర్మ, జ్యోతిష పండితులు**

# ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన కలిగి ఉండాలి

## -తాసిల్దార్ సత్యనారాయణ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి ఒక్కరు యోగా పై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ సత్యనారాయణ అన్నారు. బుధవారం యోగా దినోత్సవం పరిష్కరించుకొని రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశం హాలు నందు అధికారులతో కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ ప్రతి వ్యక్తికీ అవసరమని ప్రతిరోజు యోగ చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుఉన్నాయని తాసిల్దార్ సత్యనారాయణ వివరి ంచారు. ప్రతిరోజు సూర్య నమస్కారాలు, యోగ చేయడంతో ఆరోగ్యకరంగా ఉండొచ్చు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మే 21 నుండి జూన్ 21 వరకు ఉంటుందని అధికారులు గ్రామాల్లో యోగా పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా పై అవగాహన పెంచుకోవాలని తద్వారా రాబోవు తరాలకు యోగా గురించి తెలియజేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చక్రధర్, ఎం ఈ ఓ 2 సురయ్య రెడ్డి, ఏపిఓ రెడ్డి బాబు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# 25న కాకినాడలో ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రకృతి రాగా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 25 ఆదివారం కాకినాడ దంటు కళాక్షేత్రంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రకృతి వ్యవసాయ అవగాహన సదస్సులు జరుగుతుందని ప్రకృతి రాగా సంస్థ అధినేత కెప్టెన్ అజ్జరపు మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా సహజ వ్యవసాయ విధాన సాధకులు ప్రకృతి వ్యవసాయ ప్రచారకులు విజయ్ రామ్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రకృతి వ్యవసాయంతో పాటు వాన నీటి సంరక్షణ మరియు గో సంరక్షణ విషయాలపై ప్రసంగిస్తారు .ఈ సదస్సుకు ఎటువంటి ప్రవేశం నిర్దేశించలేదని ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ప్రకృతి వ్యవసాయ రైతులు మరియు ప్రకృతి ప్రేమికులందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కెప్టెన్ మల్లికార్జునరావు విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సు నిర్వహణకు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రాజమండ్రి నగరవాసులు అంబటి శివప్రసాద్ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని ప్రస్తావించారు. ఇతర వివరాలకు మధు వల్లూరి 8985762446 లో సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎంతో విశిష్టమైన, భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ విధానం అందరూ తెలుసుకోవాల్సిన అవసరమందనీ, ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కెప్టెన్ మల్లికార్జునరావు కోరారు.

# ఏజిహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలో యోగ డేని నిర్వహించిన ఐటీడీఏ పీవో అపూర్వ భరత్





**చింతూరు, మేజర్‌న్యూస్ :** యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ జూన్ 21 తేదీను ఇంటర్నేషనల్ యోగా డే డిసెంబర్ 2014లో డిక్లేర్ చేయటం జరిగినది. మొదటి ఇంటర్నేషనల్ యోగా డే ను జూన్ 21,2015 తేదీన 170 దేశాలకు పైగా నిర్వహించడం జరిగినది. దీనిలో భాగంగా బుధవారం నాడు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ పిఓ అపూర్వ భారత్ అధ్వర్యంలో ఐటిడిఏ చింతూరు నుండి ఏజిహెచ్ఎస్ బాలికల ఆశ్రమ బాలికల స్కూల్, చింతూరు వరకు వివిధ శాఖల ఉద్యోగులతో ర్యాలీగా వచ్చి యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. యోగా ఆంధ్రా 2025 భాగంలో మే 21 నుండి యోగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. మొదట ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యంగా ఉండొచ్చు అని, దాని వలన కలిగే ప్రయోజనాలు మరియు ప్రతి ఒకరు వారి ఆరోగ్యం కోసం ఒక ముప్పై నిమిషాలు యోగాకు కేటాయించాలని అన్నారు. తదుపరి ప్రాజెక్ట్ అధికారి అనంతరం స్వయంగా యోగాకు సంబంధించిన ఆసనాలు అందరితో వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి, ఏటిడబ్ల్యూవో, తహశీల్దార్,ఎంపీడీవోమరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే నిందితుని అరెస్ట్



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు బస్సులో జరిగినచోరీ నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు తెలిపారు. బుధవారం అన్నవరం పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గుంటూరు వాసి అయిన బోడపాటి నాగేశ్వరావు మంగళవారం తనకు తునిలో ఉన్న ఇంటి స్థలాన్ని విక్రయించి వచ్చిన చెక్కుతో పాటు 10 లక్షల నగదును తీసుకోని బస్సులో తిరుగి వెళుతుండగా అన్నవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఆపిన సమయాన బస్సు దిగి తిరిగి బస్సు ఎక్కేలోపు బ్యాగ్ చినిగి ఉండటంతో గమనించి చూడగా నగదు లేకపోవడంతో వెంటనే స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా.. వెంటనే పెద్దాపురం సీసీఎస్ ఇన్స్పెక్టర్ అంకబాబు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు వారి బృందంతో కేసు నమోదు చేసీ 24 గంటలలో నిందితున్ని అన్నవరం పరిధిలో గల మండపం సెంటర్ వద్ద గుర్తించి అదుపులోకి తీసుకోని నిందితుడి వద్ద ఉన్న 10 లక్షలను స్వాధీనం చేసుకున్నామనిఅన్నారు. బాధితుడు ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే నాలుగు టీములుగా ఏర్పడి చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పెద్దాపురం సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంకబాబు, ఏఎస్సై బలరాం, హెడ్ కానిస్టేబుల్ రాధకృష్ణ లను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అభినందించారు.

# ఉపనయన సంస్కారం ఎంతో శ్రేష్టం - కడియాల



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉపనయన సంస్కారాన్ని స్వీకరించడం ద్వారా వేదా అధ్యయనంతోపాటు గాయత్రీ జపం వంటి విశేషమైన కార్యక్రమాల నిర్వహణకు అధికారాన్ని పొందగలరని సమాఖ్య ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణ మూర్తి అన్నారు. శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఉపనయన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా కమిటీ ప్రత్యేక సమావేశం సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో కడియాల ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఉపనయన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప సంఘ సేవగా అభివర్ణించారు. హైందవ ధర్మంలో ప్రధాన కర్తవ్యం గా బ్రాహ్మణులు భావించేది ఉపనయన కార్యక్రమం అని దాని ద్వారా భగవంతుని అనుగ్రహంతో జీవితంలోని అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎంతో అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యఅతిథిగా సమాఖ్య గౌరవ అధ్యక్షులు ప్రముఖ వేద పండితులు ఆకెళ్ళ మురళీకృష్ణ శర్మ ప్రసంగిస్తూ ఇటువంటి ఉత్తమమైన కార్యక్రమాల నిర్వహణకు బ్రాహ్మణ సంఘాలు ముందుకు రావలసిన అవసరం ఉందని దీని ద్వారా బ్రాహ్మణులు నిర్వహించాల్సిన అనేక విషయాలు తెలుసుకోవడానికి వారధిగా పనిచేస్తుందని చెప్పారు. కనుమరుగవుతున్న భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ద్విజులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బ్రాహ్మణులు చేసే కార్యక్రమాలకు ఇతోధిక ప్రోత్సాహకాలు మరియు సహాయ సహకారాలు అందించాల్సిన కర్తవ్యం మనందరిపైన ఉందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి మాట్లాడుతూ తమ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తూ హైందవ ధర్మ పరిరక్షణకు సహకరిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ విడివిడిగా హోమ గుండాలను ఏర్పాటుచేసి కార్యక్రమంలో వేద పండితులు ముందుండి నడిపించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి నెల నిర్వహించే వేద స్వస్తి కార్యక్రమంలోనూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖశాంతులతో జీవనం సాగించాలన్న ప్రధానాశయం బ్రాహ్మణులదని, ప్రతినిత్యం వారు చేస్తున్న దైవారాధనలో భగవంతున్ని ఈ అంశంపైనే ప్రార్ధన అర్చనాధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారని పసుమర్తి ప్రస్తావించారు. లోక సమస్త సుఖినోభవంతు అనే ఆర్యోక్తికి తమ జీవితాలను అంకితం చేయడం బ్రాహ్మణుల కర్తవ్యంగా భావిస్తారని పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో వేద స్మార్త మరియు అర్చకుల కమిటీ చైర్మన్ తనికెళ్ళ రాంబాబు మాట్లాడుతూ వేద పండితులు ఎంతో పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఉపనయన సంస్కారంలో పాల్గొని వటువులను వేదమంత్రాలతో ఆశీర్వదించడం ఆ కుటుంబాల అదృష్టంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎ.మూర్తి,ముత్యంఫణి, హేమాద్రిభట్ల ప్రభాకర్, సమాఖ్య కార్యవర్గ సభ్యులు కందర్ప సురేష్, కొంపెల్ల సుబ్బారావు, గోశాల సంరక్షకులు మట్టి మూర్తి, పలువురు పాల్గొన్నారు.

# సముద్రంలో గల్లంతైన శ్యామ్ కుటుంబ సభ్యులకు ఫోన్లో పరామర్శించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్

**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ఉప్పాడ సముద్ర తీరం నుంచి సముద్ర మధ్యలో ఉన్న హోప్ హైలాండ్ వెళ్తున్న ముగ్గురు మత్స్యకారులు సముద్రపు అలలు ఉవ్వెత్తిన ఎగసి పడడంతో మత్స్యకార యువకులు వెళ్తున్న నాటు పడవ బోల్తాపడడంతో ముగ్గురు మత్స్యకారులు సముద్ర తీరంలో పడిపోవడం జరిగింది. ఇద్దరు మత్స్యకారులు ఈదుకుంటూ హోప్ హైలాండ్ చేరుకున్నారు. మెరుగు శ్యామ్ అనే యువకుడు ఈత రాకపోవడంతో సముద్ర తీరంలోగల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల శ్రీనివాస్ శ్యామ్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అదేవిధంగా వాళ్ళని అన్ని విధాలుగా ఆదుకుంటామని కూడా తెలిపారు. వాళ్లకు ఆర్థిక సహాయం కూడా అందజేశారు. జిల్లా కలెక్టర్ కి మరియు కోస్ట్ గార్డ్ అధికారులతో మాట్లాడి గాలింపు చర్యలు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకినాడ జిహెచ్ హాస్పిటల్ డైరెక్టర్ రావు అక్షయ్, జనసేన నాయకులు వద్ర ధన బాబు, మెరుగు జగదీష్, వంకా కొండబాబు, చవాకులు రమణ, సానా నాగు, మైలిపల్లి రాజు, మామిడాల సూరిబాబు, చొక్కా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# యోగా ఆంధ్రలో భాగంగా రత్నగిరిపై యోగా శిక్షణ

**– శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు వీరేస్**

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో యోగా ఆంధ్రలో భాగంగా దేవస్థాన అధికారులకు యోగా శిక్షణ ఇచ్చారు. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతిగా యోగాను ప్రతీ ఒక్కరూ సాధన చెయ్యాలి అనే భావనతో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం మన దేశ ప్రదాని నరేంద్ర మోడీతో ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లలో భాగమే యోగా ఆంధ్ర కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మారుమూల గ్రామాలు నుండి పట్టణాల్లో ఉన్న ప్రజలు అంతా కూడ ఈ నెల రోజులు పాటు యోగా శిక్షణ తీసుకోవాలని ఆదేశించారు దానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారులకు తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఉన్న అధికారులచే యోగా శిక్షణ కార్యక్రమం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు, దేవస్థానం అధికారులచే స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అయిన వీరేస్ సాధన చేయించి ఆసనాల ద్వారా వచ్చే ప్రయోజనాలను తెలిపారు. ఇఒ వీర్ల సుబ్బారావు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా మానసిక, శారీరక ఒత్తిడిలను అదుపులో ఉంచవచ్చు అని యోగా సాధన అందరూ తప్పని సరిగా నిత్య జీవితంలో కొనసాగించడం వల్ల ఆరోగ్య లాభాలు ఎన్నో ఉంటాయి అని తెలియజేశారు.



# కోవిడ్‌పై ఆందోళన వద్దు

(ప్రశ్నలు – సమాధానాలు రూపంలో ప్రజలకు అవగాహన)

**పశ్న 1 : ప్రస్తుతం మన దేశంలో కోవిడ్ కేసుల పరిస్థితి ఏమిటి?**

**సమాధానం :** భారత్‌లో ఇప్పటివరకు కేవలం 257 యాక్టివ్ కేసులు మాత్రమే ఉన్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. చాలా కేసులు తేలికపాటి లక్షణాలతో ఉన్నవే.



**ప్రశ్న 2: ఏ రాష్ట్రాల్లో ఎక్కువ కేసులు నమోదయ్యాయి?**

**సమాధానం :** కేరళలో 95కేసులు ,తమిళ నాడులో 66కేసులు, మహారాష్ట్రలో 56 కేసులు. ఇతరరాష్ట్రాల్లో గణనీయమైన కేసులు లేవు.

**ప్రశ్న 3 : ఈ కేసులకు కారణమవుతున్న కొత్త వేరియంట్ ఏది?**

**సమాధానం :** ఈ కేసులన్నీ జె.ఎన్.1 అనే ఒమిక్రాన్ ఉపవేరియంట్ వల్ల కలుగుతున్నాయి. ఇది బి.ఎ.2.86 అనే వేరియంట్‌కి చెందిన ఉపవర్గం.

**ప్రశ్న 4 : ఈ వేరియంట్ లక్షణాలు ఏమిటి?**

**సమాధానం:**తక్కువ జ్వరం,తుమ్ములు,జలుబు,గొంతునొప్పి, అలసట, తలనొప్పి, రుచి, వాసన కోల్పోవడం.

**ప్రశ్న 5: ఇది ప్రాణాంతకమా?**

**సమాధానం :**ఇప్పటివరకుఇదితీవ్రమైన పరిస్థితులకు దారితీయలేదని నిపుణులువెల్లడించారు. ఆసుపత్రిలో చేరాల్సినఅవసరంచాలా తక్కువ.

**ప్రశ్న 6 : ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటి?**

**సమాధానం :** కేంద్రఆరోగ్యశాఖ నిపుణులతో సమీక్షలు నిర్వహిస్తోంది. రాష్ట్రాలకి అలెర్ట్ జారీ చేసి, ఐ.ఎల్.ఐ/ఎస్.ఎ.ఆర్.ఐ. కేసుల పర్యవేక్షణను ముమ్మరం చేసింది.

**ప్రశ్న 7 : ప్రజలు ఏమి చేయాలి?**

**సమాధానం :** తేలికపాటి లక్షణాలు ఉన్నా టెస్ట్ చేయించుకోవాలి, మాస్క్ ధరించాలి,శుభ్రతపాటించాలి,రోగనిరోధక శక్తిని పెంచుకునేలా ఆహారం తీసుకోవాలి, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు బయటకు వెళ్ళడాన్ని తగ్గించాలి.

**ప్రశ్న 8 : వ్యాక్సిన్ అవసరమా?**

**సమాధానం :** ప్రస్తుతం మరింత టీకాలు అవసరం లేదు కానీ, ముందు తీసుకున్న టీకాలు రోగనిరోధకతను కలిగించడంలో సహాయపడతాయి. అవసరమైతేప్రభుత్వం బూస్టర్‌డోస్‌పై మార్గనిర్దేశం ఇస్తుంది.

**ప్రజలకు సూచన :** భయపడకండి. అప్రమత్తంగా ఉండండి. ఆరోగ్య నిపుణుల సూచనలను పాటించండి. కోవిడ్ మళ్ళీ వచ్చినా మనం సిద్ధంగా ఉన్నాం!

**–డా రామకృష్ణ, డైరెక్టర్, ట్రస్టు హాస్పిటల్స్, కాకినాడ**

# నిడదవోలు పట్టణంలో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

**–మురుగునీటి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ బుధవారం నిడదవోలు పట్టణంలో పర్యటించారు. తొలుత పట్టణంలోని బస్టాండ్ కు వెళ్లే దారిలో 11వ వార్డు ఉజ్జినవారి వీధిలో పర్యటించిన మంత్రి దుర్గేష్ స్థానికంగా జరుగుతున్న మురుగునీటి కాలువ పనులను పరిశీలించారు. వార్డు ప్రజలతో స్వయంగా మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. త్వరితగతిన మురుగునీటి కాలువ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్థానికంగాఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# రంపచోడవరం ఆదివాసీ కొత్త జిల్లా ఏర్పాటు చేయాల్సిందే




## - అఖిల పక్షం డిమాండ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఆదివాసి కొత్త జిల్లా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చంద్రబాబునాయుడు తాజా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస బుధవారం పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ మీటింగ్‌లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై త్వరితగతిన నివేదిక ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఈ విషయంపై కూటమి నేతలు, వివిధ సంఘాల నాయకులను భాగస్వాముల్నిచేసి నివేదిక రూపొందించాలని సీఎం సూచించారన్నారు. పోలవరం ముంపు మండలాలతో కూడిన ప్రత్యేక జిల్లా ఏర్పాటు హామీ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారని, అలాగే ప్రత్యేక జిల్లాల ఏర్పాటు హామీలు అమలు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని సీఎం సూచించడం శుభ పరిణామమే అని బాలు అక్కిస పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన జిల్లాలు విభజనకు నోటిఫికేషన్ వచ్చినప్పుడు ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో రంపచోడవరం జిల్లా సాధన సమితి ఆవిర్భవించిందని తెలిపారు. అదే సమయంలో రంపచోడవరం డివిజన్‌లో ఎటపాక డివిజన్ ను కలిపి పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రత్యేకంగా రంపచోడవరం జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేకమంది నాయకులు, ప్రతినిధులు సంబంధిత కమిటీకి లిఖితపూర్వకంగా తెలియజేసారన్నారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాడేరు కేంద్రంగా ఏ.ఎస్.ఆర్. జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ సమయంలోనే రంపచోడవరం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ సంఘాలు, ప్రజలు రంపచోడవరం ప్రత్యేక జిల్లా కొరకు చేసిన ఆందోళనలు, ఒక్కరోజు ఏజెన్సీ బంద్ చేయడం జరిగిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని ఏజెన్సీ ప్రజలు ఇబ్బందులు గమనించి, గత అసెంబ్లీ ఎన్నికల ముందు తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గిరిజన మండలాలు అన్ని కలిపి రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కాగా మంగళవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఏజెన్సీ మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకున్నారని, దీన్ని అమలు చేయడానికి రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్, హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,55,04,639లు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం నాడు హుండీల ఆదాయాన్ని నిత్య కళ్యాణమండపంలో , దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, ఛైర్మన్ ఐ.వి.రోహిత్ సమక్షంలో లెక్కించారు. ఈ లెక్కింపులో బంగారం 48 గ్రాములు, సిల్వర్ 730 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 184, కువైట్ డినార్ 20, సింగపూర్ డాలర్స్ 2,యూఏఈ దర్హమ్స్ 25, సింగపూర్ డాలర్స్ 2, కతార్ రియాల్స్10,కెనడాడాలర్స్ 15,బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్ 5, స్కాట్లాండ్ పౌండ్ 10,సెంట్రల్‌బ్యాంక్‌ఆఫ్ బహ్రెయిన్ 1 మరియు రూ.1,55,04,639 లు ఆదాయం వచ్చిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ లెక్కింపులో సేవకులు, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు ప్రశాంతంగా

# ముగిసిన ఏపి ఈఏపిసెట్-2025

AP EAPCET 2025_21st May Attendance Summary

| District | 21st May S1Alloted | 21st May S1 Present | 21st May S2 Alloted | 21st May S2 Present | 21st May Total Alloted | 21st May Total Present | 21st May Attendance % |
|---|---|---|---|---|---|---|---|
| ANAKAPALLE | 95 | 93 | 95 | 90 | 190 | 183 | 96.32% |
| ANANTAPUR | 1663 | 1583 | 1662 | 1584 | 3325 | 3167 | 95.25% |
| ANNAMAYYA | 983 | 942 | 983 | 938 | 1966 | 1880 | 95.63% |
| BAPATLA | 344 | 332 | 340 | 330 | 684 | 662 | 96.78% |
| CHITTOOR | 617 | 587 | 617 | 575 | 1234 | 1162 | 94.17% |
| EAST GODAVARI | 150 | 137 | 850 | 830 | 1000 | 967 | 96.70% |
| ELURU | 486 | 471 | 487 | 468 | 973 | 939 | 96.51% |
| GUNTUR | 2160 | 2072 | 2157 | 2072 | 4317 | 4144 | 95.99% |
| Hyderabad | 1780 | 1140 | 1092 | 725 | 2872 | 1865 | 64.94% |
| KAKINADA | 888 | 851 | 895 | 868 | 1783 | 1719 | 96.41% |
| KONASEEMA | 403 | 381 | 403 | 390 | 806 | 771 | 95.66% |
| KRISHNA | 504 | 488 | 505 | 485 | 1009 | 973 | 96.43% |
| KURNOOL | 1247 | 1177 | 1255 | 1182 | 2502 | 2359 | 94.28% |
| NANDYAL | 544 | 520 | 543 | 523 | 1087 | 1043 | 95.95% |
| NTR | 3914 | 3667 | 3902 | 3661 | 7816 | 7328 | 93.76% |
| PALNADU | 923 | 893 | 921 | 904 | 1844 | 1797 | 97.45% |
| PRAKASAM | 1177 | 1139 | 1180 | 1132 | 2357 | 2271 | 96.35% |
| SRI POTTI SRIRAM | 891 | 853 | 892 | 843 | 1783 | 1696 | 95.12% |
| SRI SATHYA SAI | 102 | 98 | 102 | 97 | 204 | 195 | 95.59% |
| SRIKAKULAM | 943 | 905 | 942 | 904 | 1885 | 1809 | 95.97% |
| TIRUPATI | 1756 | 1672 | 1756 | 1677 | 3512 | 3349 | 95.36% |
| VISAKHAPATNAM | 2863 | 2732 | 2869 | 2714 | 5732 | 5446 | 95.01% |
| VIZIANAGARAM | 1102 | 1053 | 1113 | 1077 | 2215 | 2130 | 96.16% |
| WEST GODAVARI | 1172 | 1136 | 1174 | 1131 | 2346 | 2267 | 96.63% |
| YSR | 1312 | 1245 | 1309 | 1248 | 2621 | 2493 | 95.12% |
| | 28019 | 26167 | 28044 | 26448 | 56063 | 52615 | 93.85% |

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష మూడవ రోజు మే 21వ తేదీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్‌మరియుఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె.ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం నుండి ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మూడవ రోజు బుధవారం ఉదయం 28019 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 26167 మంది పరీక్షకు హాజరయ్యారని, 1852 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి. సుబ్బారావు తెలిపారు. మొత్తం 93.40శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 28044 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26448 మంది పరీక్షకు హాజరయ్యారని, 1596 మంది గైర్హాజరు కాగా మొత్తం 94.31 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 56063 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 52615 మంది పరీక్షకు హాజరయ్యారని, 3448 మంది గైర్హాజరు కాగా 93.85శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మూడవ రోజు బుధవారం ఉదయం 888 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 851 మంది పరీక్షకు హాజరయ్యారని, 37 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 95.83 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 895 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 868 మంది పరీక్షకు హాజరయ్యారని, 27 మంది గైర్హాజరు కాగా మొత్తం 96.98శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1783 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1719 మంది పరీక్షకు హాజరయ్యారని, 64 మంది గైర్హాజరు కాగా 96.41శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.అగ్రికల్చర్& ఫార్మశీ విభాగానికి సంబంధించి ఈ నెల 27 ఉదయం10 గంటలకు ప్రాథమిక 'కీ'ను విడుదల చేస్తామన్నారు.సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఏపి ఈఏపిసెట్ వెబ్‌సైట్‌లో డిక్లరేషన్ ఫారంలో తమ మార్కులను ఎంటర్ చేస్తే ర్యాంకులు కేటాయించడం జరుగుతుంది అన్నారు.

## గండి పోచమ్మ ఆలయంలో

# హుండీ ఆదాయం లెక్కింపు




**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పి.గొందూరు గ్రామంలో వేంచేసియున్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, మీడియా మిత్రులు సమక్షంలో శ్రీపోచమ్మ అమ్మవారిహుండీలు తెరిచి లెక్కించారు. 10 నెలల 6 రోజులకు హుండీ ఆదాయం రూ.6,42,563 లు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ టి ప్రసాద్, వంగలపూడి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మనోజిత్ సర్కార్, పోలీస్ సిబ్బంది, వంగలపూడి ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, జనసేన దేవీపట్నం మండలం ప్రెసిడెంట్ చారపు వెంకటరాయుడు, కలువ శ్రీనివాస్ దొర, కె.చంద్ర కుమార్ (పండు), రాము, కార్యనిర్వహణాధికారి, జూనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి అక్షయ సేవాసమితి చేయూత



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రావులపాలెంకు చెందిన పాత్రికేయుడు ఆకుల లోవరాజుకు అక్షయ సేవా సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందచేసారు. బుధవారం బాధితుని గృహాన్ని సందర్శించిన అక్షయ సేవా సంస్థ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు రూ.17వేల 500 వందలు అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో ఆయన కాలు మూడు చోట్ల విరిగిపోవడంతో తీవ్రంగా గాయపడటం బాధాకరమని, సంస్థ తమవంతుగా బాధితునికి చేయూత అందించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఆర్థికంగా వెనుకబడ్డ లోవరాజు కుటుంబం చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితిలో అక్షయ సేవా సంస్థను సంప్రదించడంతో సంస్థ తరఫున 10వేలు, చిన్నం తేజ రెడ్డి 5 వేలు, మిరియాల సుబ్బరాజు 1వెయ్యి, కే.పావని 500లు, లంకె వెంకటేశ్వర్లు సేవా సంస్థ సభ్యులు అందచేసారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'యోగాంధ్ర ప్రదేశ్-2025' విజయవంతం చేయాలి - ఎంపిడిఓ





**అల్లవరం,మేజర్‌న్యూస్ :**ఎంపిడిఓ కార్యాలయంలో యోగాంధ్ర ప్రదేశ్ -2025 కాంపెయిన్‌పై పంచాయతీ కార్యదర్శులు కు ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు మండల స్థాయి, సచివాలయ స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారని, దాని మేరకు కార్యదర్శులు సచివాలయ స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా యోగాంధ్ర ప్రదేశ్ -2025 కాంపెయిన్‌పై ప్రజలు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాలు వారికిఅవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించి సుఖ ప్రాణాయామ చేసి చూపించారు. చైల్డ్ ఆధార్ పెండింగ్ క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.